# కనకపు సింహాసనమున...

సి. కామేశ్వరి

"అమ్మగోరూ....ఆ గుంటసచ్చినోడు ఎంతపని సేసిండో చూసారా, నా కొంప ముంచాడమ్మా" పొద్దుటే పనిలోకి వస్తూనే సత్తెమ్మ భోరుమంది.

"ఏమిటి?....ఏమయింది....ఏంజరిగింది...." కీడు శంకిస్తూ ఆరాటంగా అన్నాను.

"రెండేళ్లనించి రెక్కలు ముక్కలు సేసుకొని రూపాయిరూపాయి కూడబెట్టి కొన్న కాసు బంగారం ఎత్తుకెళ్లి పోనాడమ్మా... నానేం సేతునో దేముడో" మరోసారి భోరుమంది.

"ఎత్తుకెళ్లిపోయాడా, ఎలా....ఎప్పుడు?....ఎక్కడ పెట్టావు?" గాభరాగా అన్నాను.

"ముంతలో దాచి గుడిసెలో గుంటజేసి కప్పెట్టా...ఆ సచ్చినోడు ఎప్పుడు సూసాడో నిన్న సాయంకాలం నే పనిలోకి రాగానే, సూసి తవ్వుకుని ఎల్లిపోనాడమ్మా.......ఆ పిల్లకి ముక్కుకి. చెవులకి, పుస్తెకన్నావుంటుందని రక్తం వొడ్చి కొన్నానమ్మగోరూ...పాపిష్టిదాన్ని, మీకాడన్నా దాచానుగాదు, ఏదో పావలా అర్ధ అట్టుకు పోయేవాడుకాని ఆ దొంగసచ్చినోడు ఇంతపని సేస్తాడనుకోలేదమ్మగారు..." ఎవరో చచ్చినట్లు తలుచుకు తలుచుకు ఏడవసాగింది సత్తెమ్మ.

కాసు బంగారం! అంటే వెయ్యి రూపాయలు! పధ్నాలుగేళ్ల రత్తికి పెళ్లికి పెట్టాలని నెలకి పదిహేను యిరవై చొప్పున కూడబెట్టి కొన్న బంగారం! కడుపు కట్టుకొని డబ్బుదాచి నెల్లాళ్లక్రితం కొంది. వింటున్న నేనే సహించలేకపోయాను పాపం దానికెలా వుందో....ఆ వెధవ....ఆ కిష్టిగాడు.... పదహారేళ్ల వెధవ...చదువు సంధ్య ఎగగొట్టి–బీడీలు తాగుతూ, పేకాడుతూ తల్లి, చెల్లెళ్ల సంపాదిస్తూంటే తినితిరగడమేకాక యింతపని సేసాడా....

"ఆ వెధవని తీసుకెళ్లి పోలీసులకప్పగించు...ఓ ఆర్నెల్లు జైల్లో కూర్చుంటే రోగం కుదిరి సరిగా వుంటాడు-ఓ ఆర్నెల్లయినా నిన్ను కాల్చుకుతినడం తప్పుతుంది-" కోపంగా అన్నాను. సత్తెమ్మ నిట్టూర్చింది.

"అణ్ణి పోలీసు లట్టుకెళ్లినా నకేకదమ్మా బాద—ఆడు జైల్లో కూకుంటే నా మనసు ఎట్టా వప్పుతుందమ్మా...యింతకీ యిదంతా నా ఖర్మ... ఆ మొగుడలాగ, 'యీ కొడుకిలాగ.... వాడన్నా సదూకుని ఏదో తవ్వి తలకెత్తుతాడనుకుంటే యీడిలా తయారయ్యాడు——" నెత్తి బాదుకుని, కన్నీళ్ల చీరకొంగుతో తుడుచుకుని అంట్లగిన్నెలు తెచ్చిపడేసుకుంది-సత్తెమ్మ మాటలు విని తప్పు చేసినదానిలా తల దించుకున్నాను.

కిష్టుడు యిలా తయారవడానికి పరోక్షంగా కారణం నేనే నేమో!

సత్తెమ్మ ఎనిమిదేళ్ళనించి మా యింట్లో పని చేస్తోంది. పాపం సత్తెమ్మ జాతకం ఏమిటో గాని సుఖం అన్నది ఆమె బతుకులో లేదు. చిన్నతనాన సవతి తల్లి. పెళ్ళయాక తాగుబోతు మొగుడు – పిల్లలు పుట్టాక – జులాయిగా తయారైన కొడుకుతో ఆమె బతుకు దిన దిన గండమే. సత్తెమ్మ మొగుడు రాములయ్య రిక్షా లాగుతాడు. ఆ రిక్షా లాగి ఎంత సంపాదిస్తాడో, ఎంత రిక్షా అద్దె కడతాడో, ఎంత తాగుతాడో, ఎంత ముండలకి పెడతాడో గాని యింటికి చిల్లి గవ్వ యివ్వడు. అమావాస్యకో, పున్నానికో బుద్ధి పుడితే అర్ధరాత్రి చేపలు పట్టుకొని యింటి కొచ్చి చేపల వేపమని పెళ్ళాన్ని వేపుతాడు. ఎప్పుడో బుద్ధి పుడితే పిల్లలకి జిలేబి పొట్లం తెస్తాడు. కాపురానికి వచ్చినపుడే తాగడుండేది. పెళ్ళయి నలుగురు పిల్లల్ని కన్నాక పెళ్లాం తోలు అయ్యాక ముడతలు మరిగి, పెళ్ళాం మొహం చూడటం మానుకున్నాడు-అదీ నయమే. లేకపోతే ఇంకో నలుగురిని కని ఏం పెట్టి సాకను అని సంతోషించింది సత్తెమ్మ. మొగుడు ఇంటి విషయం పట్టించుకోకపోయినా. యింటికేమీ తేకపోయినా అదేం అని అడిగి తాగుబోతు చేతిలో దెబ్బలు తినే వోపిక లేక వూరుకుంది. నలుగురి పిల్లల్ని పెంచి పెద్ద చేయడానికి నాలుగిళ్ళలో చాకిరి చేసుకుంటోంది.


సత్తెమ్మ వెంట వచ్చే కిష్టిగాడు పెద్ద పెద్ద కళ్ళతో, ఉంగరాల జుత్తుతో, చురుగ్గా ఉండే వాడు. "ఇదేమి వాడిని అలా గాలికి వదిలేశావు. ఆరేళ్ళు వచ్చాయి. స్కూలుకి పంపు. అలా మట్టిలో పొర్లుతూ పాడవుతున్నాడు స్కూలుకి పంపించు. చదువుకుంటాడు" అన్నాను ఒక రోజు. "సదూలు మాలాంటి వాళ్ళకెందుకమ్మా–నా కాడ డబ్బేదీ — తెచ్చుకున్నది పొట్టకే సరిపోదు–" అంది సత్తెమ్మ నిర్లిప్తంగా.

"చదువుకి నీవేం ఖర్చు పెట్టక్కర్లేదు– బళ్ళో ఉత్తినే చెబుతారు– మహా అయితే పుస్తకాలు కొంటే చాలు – ఇదిగో సత్తెమ్మా– మీరు ఎన్నాళ్లయినా మారరా, వాడి నాన్న లాగే వాడూ రిక్షా లాగాలా. ఈ బతుకులోంచి బయటపడాలని లేదా... వాణ్ని చదివించు, వాడి అదృష్టం బాగుంటే మంచి ఉద్యోగం దొరుకుతుంది- మీ కష్టాలు గట్టెక్కుతాయి... ఉద్యోగం మాట అలా వుంచు, ప్రతి మనిషికి చదువు అవసరం. కనీస జ్ఞానం చదువు యిస్తుంది. వాడు తెలివైన వాడు, చక్కగా చదువుకుంటాడు" పుస్తకాలవి కావలిస్తే ఏడాదికి ఒకసారి నేను కొంటానులే–" అని సత్తెమ్మని వప్పించడానికి ఉదారంగా అన్నాను.

"అమ్మా.... సదివిస్తే ఆడింక మీ మాట వింటాడమ్మా.... సదూకొని ఈ కొంపల్లో ఉంటాడమ్మా, అంతంత పెద్ద సదూలు నేను చెప్పించగలనా, సదూకొన్నాళ్ళకే ఉద్యోగాలు దొరకడం నేదుట గదమ్మగోరూ....సదూకున్నాక ఉద్యోగం దొరకకపోతే ఆడప్పుడు రిక్షా లాగుతాడంటారా అమ్మా...." సత్తెమ్మ సందేహాలు సబబయినవే! చదువు సంధ్య అవసరం, చదువుతో ఉద్యోగం లేకపోయినా బతికే విధాలు? "చదువు లేకపోబట్టే మీరిలా గుడిసెల్లో అజ్ఞానంగా బతుకుతున్నారు. ఏమో వాడి అదృష్టం బాగుంటే పెద్ద ఉద్యోగస్థుడవచ్చు, మీలాంటివాళ్ళకి ప్రత్యేకం చదువులకి, ఉద్యోగాలకి సదుపాయాలున్నాయి" అంటూ అరగంట బోధపర్చి వప్పించాను సత్తెమ్మని–కృష్ణుడు చదువుకుంటే నాకెందుకు లేకపోతే నాకేం అనుకున్నాను-ఏదో ఒక మంచిపని చేశానన్న గర్వం, తృప్తి నాకు కావాలనిపించింది. అట్టడుగున బతికేవాడు పైకి రావడానికి చేయూత నిచ్చి పైకి తెచ్చి ఆనందించాలనిపించింది.

ఆరోజు నా ఆలోచన తప్పేమో అని యీ రోజు విచారిస్తున్నాను-నేను చెప్పటంవల్ల అయితేనేం, కొడుకు చదివి ఉద్యోగం చేస్తే తన కష్టాలు గట్టెక్కుతాయన్న ఆశతో నైతేనేం సత్తెమ్మ కొడుకుని చదివించడానికి నిర్ణయించుకుంది. వాడిని బడిలో వేసింది.

అప్పటినించి కొడుకు చదువుకోసం నానా పాట్లు పడేది–కొడుకు చదువుకోసం ఓపిక లేకపోయినా మరో ఇల్లు వప్పుకుంది. పెద్దకూతురు కాస్త పెద్దదవగానే దాన్ని ఓ యింట్లో పనికి కుదిర్చింది. రెండో కూతుర్ని ఒకరింట్లో పిల్లని ఎత్తుకోడానికి కుదిర్చింది. ఆడవాళ్ళు ముగ్గురూ సంపాదిస్తూ కష్టపడి చదివించసాగింది సత్తెమ్మ–వాళ్లు తిన్నా మానినా స్కూలుకెళ్లి చదువుకునేవాడని వాడికి అన్నీ స్పెషల్ ఏర్పాట్లే. యింట్లో-వాళ్లు వీళ్లింట వాళ్లింట పెట్టిన సద్దికూడు తింటూ కొడుక్కి వేడన్నం వండి పెట్టేది. వాళ్ల గుడ్డలు మురికి ఓడుతున్నా కొడుకు బట్టలు సబ్బు పెట్టి వుతికేది-స్కూల్లో తినడానికి రోజూ పావలా బన్నురొట్టి కొనియిచ్చేది. చీకటి పడ్డాక వున్న కాస్త కిరసనాయిలు దాచి వాడికి దీపంబుడ్డి వెలిగించి యిచ్చి చదువుకోమని తాను చీకట్లో తడుములాడేది. వాళ్లింట్లో వీళ్లింట్లో ఏదో విసిరి, దంపి



కొడుక్కి బట్టలు అడిగి తెచ్చేది. చదువుకునే పిల్లలని వాళ్ళకి పనికిరాని పుస్తకాలు అడిగి తెచ్చి యిచ్చేది. మొత్తానికి కడుపు కట్టుకుని అన్నట్లుగా కొడుకు చదువుకుని ప్రయోజకుడవడం కోసం ఎదురుచూస్తోంది సత్తెమ్మ. ఎంత ఉచితంగా చదువులు చెప్పినా పుస్తకాలని, పెన్నులని, జామెట్రీ బాక్సులని, చెప్పులని, బట్టలని... యిలా అన్నీ అమర్చేసరికి సత్తెమ్మ ప్రాణం కొలిక్కి వచ్చేది.

వాడు చేయబోయే ఉద్యోగంకోసం ముగ్గురు ఆడవాళ్ల కష్టపడసాగారు. కూతుళ్ళని అంత చిన్న వాళ్లని పనిలో ప్రవేశపెట్టినప్పుడు దెబ్బలాడాను— "సత్తెమ్మా....ఆడపిల్లలయినంతమాత్రాన వాళ్లకి చదువక్కరలేదా, అంత చిన్న పిల్లలచేత పనిచేయిస్తావా బుద్ధి వుందా నీకు" అని దెబ్బలాడాను. సత్తెమ్మ అదోలా నవ్వింది. బుద్ధి కూడెట్టదమ్మా. అల్లనీ స్కూలికి పంపి యిందరిని కూకుండబెట్టి తిండి పెట్టడానికి ఆ దేముడిచ్చినవి రెండు చేతులే గదమ్మా-ఆ దేముడు యింకో నాల్గు చేతులు యిస్తే అల్లనీ సదివించేదాన్ని అమ్మగారు. నాలు -గిళ్లలో పనిశేస్తున్నా కడుపు నిండడంలేదు. ఆడపిల్లలు చేదికందొచ్చారు. అళ్లూ రెండిళ్లలో పని చేసుకుంటే కడుపన్నా నిండుతుంది- సదూలు లేకపోయినా తిండి కావాలి కదమ్మా" అంది. ఆ జవాబుతో నా తెలివి తక్కువ తనం అర్థం అయింది. నా పిచ్చిగాక లేకపోతే సత్తెమ్మ కంత సాహతుంటే పాచిపని ఎందుకు చేస్తుంది— అనుకుని నిట్టూర్చాను.

కిష్టడి చదువు తొమ్మిదో క్లాసు వరకు నిర్విఘ్నంగా సాగింది. చాలా తెలివిగా ప్రతి క్లాసులో బాగా పాసయి తొమ్మిది వరకు వచ్చాడు- రాములయ్య మాత్రం "ఎందుకే ఆడికీ సదూలు-సదివి నీ కొడుకు కలెక్టరవుతాడా- ఓ యబ్బ బి ఏ లు, ఎమ్మేలు సదివిన వాళ్లు రిక్షాలు లాక్కుంటున్నారే - పిచ్చి ఏసాలు మాని ఆడిని నాతోటి పంపు. రిచ్చా బేరం కుదిర్చి అద్దెకిప్పిస్తాను, తొక్కుకుంటాడు-" అని తిట్టేవాడు. సత్తెమ్మ మొగుడు ఏమన్నా ఎప్పుడూ మాట్లాడనిది యీ విషయంలో మాత్రం వూరుకోలేదు. "నీ వూరుకో, నా కొడుకు, నా రెక్కల కష్టం చేసి సదివిస్తన్న - కలక్టరే అవుతాడో, కర్రలే కొట్టుకుంటాడో ఆడు నేనూ సూసుకుంటాం - ఏ గాని డబ్బులు నీ వీయడం లేదు" అని దులపరించింది.

కిష్టడికి పదిహేనేళ్ళు నిండాయి - అప్పటి నుంచి వాడి బుద్ధి పెడదారులు పట్టింది వాడమ్మ కష్ట పడుతూ కడుపు మాడ్చుకుని అందరి కంటె బాగా పెట్టే తిండి వంటబట్టి పొగరు హెచ్చింది. వాళ్ళింట్లో వాడే ఏదో ఎవరూ చేయని ఘన కార్యం చేస్తూ స్కూలికెళ్ళి చదువుకున్నానన్న గర్వం బలిసింది. స్కూల్లో పిల్లలని చూసి వాళ్ళు తినే తిండి, కట్టే బట్టలు, వాళ్ళ మాటలు విని చాలా నేర్చుకున్నాడు వాడు- ఆ వయసు ఎలాంటి వాళ్ళకయినా చెడ్డది – రాజుని చూసిన కళ్ళతో సామెత లాగ తనతోటి పిల్లలని చూశాక తన గుడిసె, తనుండే మురికి వాడ, తల్లి పాచి పని చెయ్యడం, చెత్త చెదారం మధ్య పందులు దొర్లే ఇరుగు పొరుగు, తను తినే తిండి, కట్టుకునే బట్టలు పోల్చి చూసుకుని సిగ్గుతో, అసంతృప్తితో బాధపడి ఆ తల్లిమీద చూపడం ఆరంభించాడు. "ఛా.... యీ అడుక్కు తెచ్చిన వెల్సిపోయిన బట్టలు నాకొద్దు- వెధవ చద్ది కూడు నేను తినను, రోజూ బన్ను రొట్టె యిస్తావు" అని ఎగరడం- "మీ అమ్మ అంట్లు తోముతుందా అని అంతా ఏడిపిస్తున్నారు – ఛీ – ఆ పని మానేయ్ అని తిట్టడం - నేను మంచి చెప్పులు లేకపోతే బడికి వెళ్ళను" అని అలిగి స్కూలు మానేయడం, ఒకటేమిటి నానా రకాలు తల్లిని కాల్చుకు తినడం ఆరంభించాడు. సత్తెమ్మ నెత్తి నోరు కొట్టుకుని ఏడ్చేది. "మా నాయనగా, ఈ చెప్పుల వేసుకుని ఎల్లు. పస్టు తారీకున కొత్తవి కొంటాగా. మా బాబుగా రేపు హోటల్ నుంచి దోసె తెచ్చి యిస్తాగా. ఈ రోజుకి యిది పట్టుకెళ్ళు..." అంటూ వేడుకుని బతిమిలాడుకుంటూ, ఏడ్చుకుంటూ అన్నీ సమకూర్చేది. తల్లిని నోటికొచ్చినట్టు తిట్టడం చెల్లెళ్ళు పని చేసే యిళ్ళ నుంచి తెచ్చుకున్న చిరుతిళ్లు కూడా లాక్కు తినడం, జీతం తెచ్చుకున్న రోజు తన చెల్లెళ్ళ నుంచి పది రూపాయలు లాక్కుని సినిమాలకి వెళ్ళడం- నానా విధాల అల్లరి చిల్లరగా తయారయ్యాడు. ఏం అంటే కొడుకు ఎక్కడ చదువుకోడోనని సత్తెమ్మ వాడి ఆగడం భరించేది

కాని, ఏ చదువుకోసం సత్తెమ్మ అన్నీ ఓర్చుకుందో ఆ చదువుకి ఎగనామం పెట్టి చెడు సావాసాలు మరిగి బీడీలు కాల్చడం, క్లాసులు ఎగగొట్టి రోడ్డువార కూచుని. అదేవాళ్లతో మూడుముక్కలాటాడడం, సినిమాలకి వెళ్లడం-ఆడపిల్లలని ఏడిపించడం....ఫక్తు రౌడీలా తయారయ్యాడు. యింటో పుస్తకం ముట్టడంలేదని సత్తెమ్మ గోల పెట్టేది. రోజూ అర్ధరూపాయి, రూపాయి అని తల్లిని కాల్చుకు తినడం, యియ్యనిరోజున స్కూలు మానేయడం – పుస్తకాలు విసిరికొట్టి నానా హంగామా చేసేవాడు.

వెధవకు కానీ యియ్యేకు. నీవు ఒళ్ళు ముక్కలు చేసుకు చదివిస్తుంటే పిచ్చివేషాలు వేస్తున్నాడు. చదువుకోకపోతే రిక్షా తొక్కమను..." అన్నాను సత్తెమ్మగోల విని ఒకరోజు. ఆ అర్ధ సంవత్సరం పరీక్షలో చాలా తక్కువ మార్కులు వచ్చాయి. బాగా చదివేవాడికి ఏం రోగం వచ్చిందో-వాడెందుకిలా పాడయిపోతున్నాడని నాకు ఎంతో విచారం వేసింది. పాపం సత్తెమ్మకి అనవసరంగాఆశలు కల్పించి వాడిని యిటు అటు కాకుండా తయారుచేసాను అని చాలా బాధపడి-ఒకరోజు వాడిని పిలిచి మందలించాను. ఏళ్లతోపాటు వాడికి చిన్నప్పటి వినయం, భక్తి మాయమయాయి. కిష్టడు తలెగరేసి పొగరుగా చూసి, ఎదిరించి ఏమనలేక, నీవెవరునన్ను అడగడానికన్నట్టు మొహం ముడుచుకొని ధుమధుమలాడుతూ వెళ్లిపోయాడు. నాలు గక్షరం ముక్కలు నేర్చుకోగానే ఎంత తలబిరుసు వచ్చింది వెధవకి అనుకున్నాను.

ఆ ఏడాది తొమ్మిదో క్లాసు పరీక్ష తప్పాడు వాడు - లబోదిబోమని ఏడ్చింది సత్తెమ్మ - దానికి తోడు మొగుడు 'చెపితే యిన్నావు కావు, సదూలు వద్దంటే ఇనకుండా వాడిని యిటూ అటూ కాకుండా సేసావు. సావు నంజా' అంటూ కొట్టాడు-

పరీక్ష తప్పాకా కొడుకుతో మాటల మాని,కానీ డబ్బు యివ్వడం మానింది సత్తెమ్మ దాంతోటి వాడు దొంగతనం ఆరంభించా . ఇంటో ఏ మూల పావలా, అర్థనా కనపడ్డా పట్టుకు పోవడం, దొరకని నాడు తల్లి కొట్టినంత పనిచేసి కొంగున డబ్బు వూడదీసుక పోవడం, కాకపోతే అప్పులు చేసి బీడీలు తా అరువు పెట్టి హోటల్‌లో తినేవాడు. రూపా డబ్బులకి తల్లిని కొట్టడానికి తయారయిన కొడకుని చూసి సత్తెమ్మ దిగులుతో చిక్కి శ మైంది. ఇదంతా చూసి అనవసరంగా నేను లుగ చేసు కోకపోతే వాడి ఖర్మాని' వాడేదో రి లాగి, ఓ పది రూపాయలు సంపాదించుకునే వా తండ్రి లాగే అని బాధపడి ఏం చెయ్యాలోతో వక ఆలో చించాను - వాడ్ని పిలిచి చివాట్లు పె తే నీకెం దుకు అంటే నాపరువేంగావాలికాని, కలువేసినా నా మాట వింటాడని ఏముంది! ఇది ఆలోచించే లోగానే వాడు దొంగతనంగా యి గ్లా కాసు బంగారం పట్టుకుపోయి అమ్మాడు. ంక లాభం లేదు - వాడ్ని నయానో భయానో గార్చాలి.... మంచితోవలో పెట్టాలి! సత్తెమ్మకి నవసరంగా ఆశలు కల్పించిన దాన్ని ఆ ఆశ తీరే ట్టు చెయ్యా ల్సిన బాధ్యత నా మీద వుంది. అఖరి సారిగా నా ప్రయత్నం నేను చెయ్యాలి....

o o o

"ఏం క్రిష్టా, బొత్తిగా రావడం మ నేశావు.... యివాళ మా రవి పుట్టినరోజు. "కేక్ నీ కిష్టం గదా తింటావు అని పిలిచా; దా యిల కూర్చో. ఫలహారం తీసుకో" అంటూ రెండుకేకు ముక్కలు, పెరుగు కారాలూ పెట్టి ప్లేటందించాను "ఇదిగో, యీ టెర్రీకాట్ పాంట్, షర్టూ మా రవికి పొట్టి య్యాయి. నీవు వాడి కంటె కాస్త ట్టి కదా. నీకు సరిపోతాయి తీసుకో. అసలు పా బడలేదు. వాడలా పొడుగు ఎదిగి పోతూంటే అ పొట్టవు తున్నాయి" అన్నాను. నేనింత ఆదరంగా వాడితో మాట్లాడుతున్నందుకు వాడి ముహంలో ఆశ్చర్యం స్పష్టంగా కనిపిస్తూంది. ముందు సత్తెమ్మ చేత కబురు పెడితే వాడ రాలేదు. సొగరుగా రాను అన్నాడట - అమ్మగారు బట్ట లిస్తానన్నారు, వెళ్ళి తెచ్చుకోరా - ంటే ఆ పాత బట్టలు నాకక్కరలేదుఅన్నాడట గరుగా వాడింటికి వస్తే పరీక్ష పోయినందుకు, బంగారం తీసినందుకు తిడ్తాననీ వాడికి తెలుసు అందేత రాలేదని నాకు తప్పదన్నట్టు రవి వెనకాల వచ్చాడు. నా ధోరణి చూసి సిగ్గుప ...మొహ మాటంగా టిఫిను తినసాగాడు.

"మరయితే,...అనవసరంగా ఒక డా ది పోయింది-ఈసారి నీ విం కా బా చదివి పాసవ్వాలి క్రిష్టా! అయినా లీలాంటి తె వైనవాడి పరీక్ష పోయిందంటే ఆశ్చర్యంగా ఉం నాకు. మేష్టర్లు సరిగా దిద్దారో లేదో పేపర్ల చూసు కున్నావా...నీవు బాగానే రాసావా,నాక ర్చర్యంగా వుంది. ఎలా పోయిందో, సరే ఏం స్తాం.... పరీక్ష అన్నాక ఎప్పుడో ఒకసారి పోదా...యీ సారి బాగా దివి ఫస్టు రావాలి మరి" నేనలా అంటుంటే వాడు ఏమనాలో తెలియక తల దించుకున్నాడు.

"క్రిష్టా! నీవు తొందర తొందరగా బాగా చదివి, బి.ఏ. కాంగానే ఐ.ఏ.ఎస్. పరీక్షకి కట్టాలి తెలుసా, నీవు తప్పకుండా ఐ.ఏ.ఎస్. అవుతావని నాకెందుకో అనిపిస్తుంది."

కిష్టుడు తెల్లపోయి చూశాడు, "ఐ. ఎ. ఎస్....నేనా"—అన్నాడు.



"ఏం, ఎందుకవవు... అయిన వాళ్లంతా నీకంటే తెలివైనవారా. క్రిష్ణా! నీకున్న తెలివి తేటలకి కాస్త పట్టుదల వుంటే ఐ.ఎ.ఎస్. అవడం ఎంత! నీకంటే ఎంతో మొద్దులు, ఎంతో కిందనుంచి వచ్చినవాళ్లు కలక్టర్లవుతున్నారు. అందుకే ప్రభుత్వం మీ కులాలవాళ్లకి ప్రత్యేకం సీట్లు కేటాయించారు. కాస్త నీవు కష్టపడి ఓ ఐదారేళ్లు చదివితేచాలు, కలక్టరయిపోతావు. అప్పుడుచూడు చక్కగా పెద్ద బంగళా యిస్తారు. కారుంటుంది. నీ కింద బోలెడు మంది పనిచేసారు....జిల్లాకంతకి నీవే అధికారివి. నీవు ఏం కావాలంటే అవి కొనుక్కోవచ్చు...యీ దరిద్రం వుండదు.... నీవు శుభ్రంగా టెర్లిన్ బట్టలు కొనుక్కోవచ్చు. దర్జాగా కావల్సింది తినచ్చు. యీ కుళ్లు, ఈ మురికి, ఈ ఆకలి....వీటన్నింటిని కలలా మరిచిపోవచ్చు. ఆ జీవితం కావాలనుకుంటే పొందడం నీ చేతుల్లో పని..." వాడి ఉత్సాహకవళికను గమనిస్తూ వాడి కళ్లముందు అందమైన జీవితం పరిచాను.

వాడి కళ్లల్లో మెరుపు మెరిసింది.... "రవీ, కొత్తగా కొన్న 'హోనియమ్' ని కారు పెట్టు, కిష్టుడు వింటాడు.... 'అన్నాను. స్టీరియో రికార్డు ప్లేయర్ నించి అద్భుతంగా వినవస్తున్న అ ఇంగ్లీషు పాట మైమరచి వింటున్నాడు కిష్టుడు. "క్రిష్ణా, ఈ రికార్డు ప్లేయర్ ఖరీదు ఎంతో తెలుసా ఆరు వేలు, ఈ ఫ్రిజ్ నాలుగు వేలు. ఈ ఫర్నిచరంతా మొత్తం ఎనిమిది వేలు.... ఇవన్నీ! మా కెలా వచ్చాయి – ఆయన కష్టపడి ఇంజనీరింగు చదివి మంచి వుద్యోగం చేస్తున్నారు కనక యివన్నీ కొనుక్కోగలిగాము... వరేయ్ – క్రిష్ణా యీ లోకంలో అన్నింటికంటే డబ్బు గొప్పది! ఆ డబ్బు సంపాదనకి పునాది చదువు.... ఆ పునాది ఎంత గట్టిగా లోతుగా వుంటే అంత పెద్ద భవంతి కట్టవచ్చు – నీ వెంత కష్టపడి చదివితే దాని ఫలితం భవిష్యత్తులో నీకొస్తుంది. క్రిష్ణా అందరికీ అన్నీ వున్నాయి. మాకు లేవని ఏడిస్తే సరిపోదు– అవి వాళ్ళు ఎంత కష్టపడి సంపాదించారో గ్రహించాలి! ఈ లక్ష లున్న వాళ్ళందరికి ఒక రోజుతో రాలేదు. కష్టపడి సంపాయించారు. డబ్బు యిచ్చే సుఖాలని అనుభవిస్తున్నారు. కారులో తిరిగే వారిని చూసి ఏడవడం కాదు గొప్పతనం, ఆ కారు నీవూ సంపాదించాలి అన్న పట్టుదల వుండాలి.... ఆ పట్టుదల వుంటే నీవు సాధించలేనిది వుండదు. నీకు మిగతా పిల్లల మాదిరి టెర్లిన్ బట్టలు, బూట్లు, సినిమాలు, షికార్లు కావాలంటే ఎక్కడ నించి వస్తాయి. నీకు లేనివి నీవు సంపాదించాలి!

క్రిష్ణా జీవితంలో పాతికేళ్లు, అప్పే పాతిక కూడా కాదు యిరవై ఏళ్ళు. ఐదో ఏట నించి పాతికేళ్ళ వరకు చదువు.... ఇదంతా ఎందుకు చెపుతున్నాను – నీవూ చదువు కోకుండా మీ నాన్నలాగ రిక్ష లాగుతావో.. ఏ సరదా లేకుండా గంజినీళ్ళు తాగుతూ బతుకుతూ రేపొద్దున నీ పిల్లలని రిక్షా లాగిస్తావో, లేక చదువు




కుని ఉద్యోగం చేసి నీ పెళ్ళాం, పిల్లలని సుఖపెడ్తావో ఆలోచించుకో... చదువు కుంటే బాగుపడేది నీవే - మీ అమ్మకేం పోయింది. ఏదో తానున్నాన్ని రోజులు యింత గంజి పోస్తుంది. ఆ తరువాత నీ బతుకేం అవుతుంది! ఇటు చదువు లేక, అటు ఏ పనికి పనికి రాకుండా అవుతావని గ్రహించు.... 'వాడి మోహంలో మారుతున్న రంగులు చూసి వాడి బుర్రలోకి నేను చెప్పేది వెళ్తొందని గ్రహించాను.... క్రిష్ణా.... చూడు ఏదో పాపం సత్తెమ్మ మా ఇంట్లో పని చేస్తుందని చిన్నప్పటి నించినిన్ను చూస్తున్నాను గనక అభిమానం కొద్ది చెప్పాను. నే చదువు కోను నీ కెవరు చెప్పడానికి అంటే నేనేం చెపుతాను యీ విషయం మర్చిపో.... అన్నాను. వాడి కళ్ళల్లోనిబాధ కన్పించింది.... ఏదో చెప్పాల తడబడ్డాడు–"ఏమిటి జవాబు చెప్పు. చదువు కోవాలని లేదా, పోనీ అలా అయితే రిక్షాలాగు... ఏదో ఒకటి చెయ్యి ... అంతే గాని ఆడది .... మీ అమ్మ ఎన్నాళ్ళు కూర్చోపెట్టి పెడ్తుంది. చదువు కోనడం యిష్టంలేక పోతే మీ అమ్మకి చెప్పేయి."

"కాదు....కాదు... చదువుకుంటాను–" అరాటంగా అన్నాడు...కాని....అక్కడి....ఆగుడిసెల్లో....చుట్టూగోల...చీకటి, ఆగుడ్డి లైట్‌లో ఎలా చదువు కుంటానమ్మగారూ – నాయిూడు పిల్లలంతా గోలగోలగా ఏదోఆడ్తొంటారు-నాకు సదవ బుద్ధి ఎయ్యదు....అక్కడకూకుంటే దంపుడోమలు, పిల్లల ఏడుపులు..." 'గుడెసెల మధ్య పుట్టి పెరిగిన ఆవాతావరణం వాడికిప్పుడు నచ్చ లేదంటే వాడంతవరకు చదివిన చదువే కారణం అంటే అది మంచి సూచనే- నిజమే-యిల్లుయిల్లు దగ్గరగా .వుండి–సాయంత్రం అయ్యేసరికి మగ ఆడ పిల్లాపాపా పనుల నించివచ్చి ఒకటే గోలగా వుంటుంది. ఆవాడ-అక్కడ చదవడం అంటే కష్టమే....

అమాట యిన్నాళ్ల ఎందుకు చెప్పలేదు– మాయింటి వీధి వరండాలో లైటు వెలుగుతూనే ఉంది. పెందరాడే అన్నంతిని వచ్చికూర్చుని అక్కడ చదువుకో...నీకేం తెలియక పోతే రవిని అడగచ్చు కూడా....! అన్నాను "కాని... నేను.... ఐ.ఎ.ఎస్. ఎలాచదవగలను-అంత పెద్ద చదువు...."సందేహంగా అన్నాడు,

"క్రిష్ణా...చూడు...నది వడ్డున నిలబడి ఎంత లోతో అని దిగడానికి భయపడితే ఎలా.. ఈదుకుంటూ పోతుంటే ఎంత లోతున్నా నీవు అవతలిగట్టు చేరగలవు. ఒక్కొక్కక్లాసూ చదువుతూంటే కష్టం ఏమిటి-ఒకటోక్లాసు వాడికి ఐదో క్లాసు ఎంతకష్టం అనిపిస్తుంది–నీవు ఏ ఏండు ఈ క్లాసుతో పాసయి, మెట్రిక్ పాసయిన తరువాత కాలేజీలో చేరి బి.ఏ. అవగానే... ఒక ఏడాది ఐ, ఎ. ఎస్, కోర్సుపుస్తకాలు తెచ్చుకొని చదవాలి- అదంతా తరువాత, ముందు నీవి తొమ్మిది పాసవాలంటే చాలాకష్టపడి చదువుకోవాలి ఇరవైలు ముఫైలతో నీవేం చదవలేవు.. ....' కిష్టుడు అంగీకారంగా తల ఊపాడు.

"క్రిష్ణా...నీవు ఆ కాసు ఏంచేశావు తీసికెళ్ళి." అంతదాకా అప్రసక్తి రానందున యింక అడుగదు అనుకున్న కిష్టుడు గతుక్కుమన్నాడు– మొహం నల్లబడింది. తలదించుకున్నాడు.

"క్రిష్ణా...ఆకాసు వెయ్యిరూ పాయలు– మీ అమ్మ రక్తంబొట్లు కూడబెట్టినట్లు కూడబెట్టింది... అందులో పందోవంతు డబ్బు ఒకరోజు సంపాదించు....అప్పుడు నీకు డబ్బువిలువ తెలుస్తుంది, సరే...జరిగిందేదో జరిగింది....యిక ముందు అలాంటి పనులు చెయ్యకు—వరేయ్.... రేపొద్దున నీవు కలక్టరవుతే... అలాంటి నగలు నీవే నీ పెళ్ళానికి కొంటావు...ఇంకెపుడూ... అలా సిగ

రెట్టు, పేకాట ఆడనని నీవు నాకు మాటిస్తే నిన్ను కలక్టర్‌ని చేసేపూచినాది...ఏం చెప్పు..." అంత సుళువుగా ఆ ప్రసక్తి. వచ్చిపెట్టానని వాడు సంతోషించి తల ఆడించాడు కిష్టుడు. "సరే, రేపటినించి నీవు ఆరుగంటలకు అన్నింటివి పుస్తకాలు తెచ్చుకొని వచ్చి పది గంటల వరకు చదవాలి....యిదే నీకు నేను ఆఖరిసారి చెప్పటం" అన్నాను.

ఏడేళ్లు గడిచాయి.

ఆ రోజు కిష్టుడు ఐ.ఎ.ఎస్.లో సెలక్టయినట్టు తెల్సింది. సత్తెమ్మ వచ్చి ఆ వార్త చెప్పగానే నా కొడుకే కలక్టరయినంత ఆనందం కల్గింది. నా చేత్తో నాటిన మొక్క పెరిగి పెద్దదయి పుష్పించిన గర్వం, తృప్తి కల్గింది. అంత సంతోషంలో...ఆ వార్త క్రిష్టుడు వచ్చి స్వయంగా చెప్పలేదని మనసు చివుక్కుమంది. ఆ ఆనందాన్ని వాడు నాతో పంచుకోడానికిష్టం లేదా? వాడు ఐ.ఎ.ఎస్. అవడానికి వాడికృషి కంటే నేనిచ్చిన ప్రోత్సాహం, ధైర్యం సహాయం ఎక్కువని వాడికి తెలియదా అని బాధపడ్డాను.

కిష్టుడు అన్నమాట ప్రకారం ఏడేళ్లలో చదువే ధ్యేయంగా పెట్టుకుని చదివిన మాట నిజమే! మెట్రిక్‌లో ఫస్టు క్లాసు తెచుకున్నప్పుడు కాలేజీలో చేరి....బి.ఏ. డిగ్రీ తీసుకున్నాక.... రెండేళ్లు రాత్రింబవళ్లు ఐ. ఏ. ఎస్‌కి కష్టపడి చదివాడు....నిజమే....కాని నేనెంత చేశాను. వాడిని ముందు నుంచి ఐ.ఎ.ఎస్. దృష్టిలో పెట్టుకొని జనరల్ నాలెడ్జ్ కోసం పేపరు రోజూ చదవమనేదాన్ని కాంపిటీషన్ మాష్టర్ సైన్స్ టుడే మేగజైన్స్ మా యింట్లో తెప్పించేవి బలవంతంగా చదివించాను. పేపర్లన్నీ, పత్రికలలో ఏ ముఖ్యమైన విషయాలు పడినా నోట్ చేసి వాడికి చదవమని యిచ్చేదాన్ని జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు కొనిచ్చాను. బి.ఏ. పాసయ్యాక రెండేళ్లు రాత్రింబవళ్లు మా యింటో కూర్చోపెట్టి చదివించాను. వాడి కోసం లైబ్రరీలో జాయిన్ చేశాను. వాడి మనను మళ్లీ మారిపోకుండా, చెడిపోకుండా, పాడు అలవాట్లు కాకుండా .... చదువుకుంటే.... ఒక్క ఆరేళ్లు కష్టపడితే వాడి భవిష్యత్తు ఎంత అందంగా వుంటుందో వీలున్నప్పుడల్లా గుర్తు చేసేదాన్ని - వాడి తెలివితేటలని మెచ్చుకుంటూ వాడి ఆత్మవిశ్వాసం పెంచేదాన్ని మా యింటో పిల్ల వాడిలాగ తిరిగేవాడు. నా కొడుకుమీద తీసుకోని శ్రద్ధ తీసుకొన్నాను. "ఎందుకిదంతా పెద్ద ఏదో ఘనకార్యం చేస్తున్నావా. తనవాడికింత వుపకారం చేసి నీ గొప్పతనం చాటుకోవాలనా" అని యింటో అంతా ఆడిపించేవారు. అప్పుడప్పుడు ఈ ప్రశ్న నేను వేసుకునేదాన్ని - వాడ్ని కలెక్టర్ చేసి వాడు నన్ను కృతజ్ఞతతో పొగుడుతుంటే సంతోషించాలని నా అంతరంగంలో మెరికే కోరికేమో అనిపించేది. సత్తెమ్మ మాత్రం "అమ్మా - మీ నోటి చలవతో ఆడి బుద్ధి కుదిరి సదూకుంటున్నాడు "అని నా కాళ్లు పట్టుకునేది కృతజ్ఞతలో - ఛా...ఛా....లే....నీ కొడుకు కలక్టరయ్యాక దండాలు పెడుదూ గాని లే అని పైకి అన్నా సత్తెమ్మ అలా అనడం ఆనందంగానే వుండేది. కొడుకు కలక్టరయిన రోజు సత్తెమ్మ కన్నీళ్ళతో నోట మాట రానంత ఆనందంతో నిజంగా కాళ్ళు పట్టుకుంది 'అమ్మగారూ యిదంతా మీ చలువ, ఏమిన్చి మీ ఋణం తీర్చుకోనమ్మా. జన్మంతా ఊడిగం చేస్తా' అంది. "చాల్లే, కలక్టరు తల్లివయ్యాక కూడా మాయింట్లో పని చేస్తావా" అని మందలించాను - సత్తెమ్మకున్నపాటి విశ్వాసం కిష్టుడికి లేకపోయింది. ఆ రోజంతా మధనపడ్డాను.

ఆ రోజు పోనీ ఏదో తీరిక లేక రాలేదు అనుకున్నావన్నీ - సత్తెమ్మని అడిగానుకూడాను 'నీవు సెప్పావుగా, ఎల్తాలే అన్నాడమ్మ గారు అంది నొక్కుకుంటూ. వారం తరువాత ఐ. ఎ. ఎస్. ట్రైనింగ్‌కి బయలుదేరే రోజున వచ్చాడు కిష్టుడు యిప్పుడు యిరవై మూడేళ్ళ వాడయ్యాడు. మంచి పొడుగయ్యాడు, రంగు తేలాడు. కళ్ళల్లో చురుకుదనం, ఆత్మ విశ్వాసం కనబడుతున్నాయి. నొక్కుల జుత్తుతో, పొడుగ్గా, ఠీవిగా కాభోయే కలక్టరు కుండాల్సిన దర్జా కనిపించింది వాడిలో - ఆ నాల్గు రోజులు పడిన అవమానం వాడిన్ని చూడగానే పోయింది" ఏం క్రిష్టా కలక్టరు అయిపోయావు, ఇంకా అమ్మగారి అవసరం లేదనుకున్నావేమిటి? అన్నాను కాస్త నిష్ఠూరంగానే. "అమ్మ చెప్పింది గదండీ" అన్నాడు. "అమ్మ చెప్పడం నీవు చెప్పటం ఒకటేనా. కినుకగా అన్నాను. నా కోపం వాడు గుర్తించాడో లేదో యింకేం అనకుండా తల తిప్పుకున్నాడు.

"ట్రైనింగుకి యివాళ బయలుదేరివెడ్తున్నాను. చెప్పిపోదామని వచ్చాను అన్నాడు. బయలుదేరి వెడ్తున్న వాడితో అంత కంటే యింకేం అనలేక "సరే శుభం, వెళ్ళిరా క్రిష్టా-నా మాట నెగ్గించుకున్నాను. యిక నీకే అంతా. ట్రైనింగ్ అయి పోస్టింగ్ రాగానే మీ వాళ్ళకి పాత జీవితం స్వస్తి చెప్పి పైకి తీసుకురావాలి అందరిని, నీవు కలలుకన్న జీవితం అందుబాటులోకి వచ్చింది - క్షేమంగా వెళ్లు - ఇదిగో నీ కోసం కొన్నాను తీసుకో"- "ఐ. ఎ. ఎస్" అయినందుకు బహుమతి"- అని బూట్లున్న పెట్టి అందిచాను. సత్తెమ్మ కొడుకు కలక్టరయి పెద్ద ఉద్యోగానికి వెడ్తాడని పని చేసే నాలుగిళ్ళలో ఎడ్వాన్సులు మూడొందలు తీసుకొని కొడుక్కి బట్టలు కుట్టించింది. అందరిలో వాడు తేలిపోకూడదని ట్రైనింగులో వెళ్లి పడకూడదని ఆలోచించి బూట్లుకొని యిచ్చాను. నేను ప్యాకేట్ పట్టుకొని వెడ్తున్న క్రిష్టుడిన్ని చూసి సంతృప్తిగా అనిపించింది.

ం ం ం

మూడేళ్ళు గడిచాయి - సత్తెమ్మ యింకా మా ఇంటో పని చేస్తునే వుంది. దాని కూతుళ్ళు యింకో రెండిళ్ళు వప్పుకున్నారు. రాములయ్య రిక్షలాగుతూనే వున్నాడు. తాగుతూనేవున్నాడు. వాళ్ల గుడిసె, వాళ్ల మురికి బతుకుల్లో ఏ మార్పు లేదు.

మార్పల్లా కిష్టుడులోనే వచ్చింది. కిష్టుడు యిప్పుడు మిస్టర్ కృష్ణారావు ఐ.ఎ.ఎస్. అయి సబ్‌కలక్టర్‌గిరి చేస్తున్నాడు. తనతోపాటు ట్రైనింగులో కలుసుకున్న ఒక మళయాళీ అమ్మాయిని...తనకెవరూ లేరు, దిక్కులేకుండా పెరిగి స్వశక్తితో పైకి వచ్చానని చెప్పి గతం సమాధి చేసేసుకుని పెళ్ళి చేసుకుని జల్సా జీవితం ఆరంభించాడు.

కిష్టుడు కలక్టర్ క్రిష్టారావు అయ్యాకా వచ్చిన మార్పల్లా యిదివరకు తల్లిని కాల్చుకు తినేవాడు. యిప్పుడు కింద ఉద్యోగులని కాల్చుకు తింటున్నాడు- యిది వరకు తల్లి, చెల్లెళ్ళ సంపాదన రూపాయి అర్ధ లాక్కొనేవాడు-యిప్పుడు ప్రజల నించిలంచాలరూపంలో వేలకువేలులాగుతున్నాడు. యిదివరకు బీడీలు తాగేవాడు యిప్పుడు ఖరీదయిన సిగరెట్లు తాగుతున్నాడు - యిదివరకు బీడీలు రోడ్డువార కూర్చుని మూడుముక్కలాటాడేవాడు.యిప్పుడు క్లబ్బుల్లో ఖరీదయిన మనుషులతో ఆడుతున్నాడు-యిదివరకు నాటుసారా రుచిచూస్తే యిప్పుడు ఖరీదయిన డ్రింక్స్ రుచి చూస్తున్నాడు - యిదివరకు పాకహోటళ్ళళ్ళో అరువు పెట్టి తాగేవాడు, యిప్పుడు ట్రావలర్స్ బంగళాలతో టూర్ పేరు మీద వెళ్ళి సుష్టుగా చేతి కింద వాళ్ళ నెత్తిన ఆ ఖర్చు రుద్దుతున్నాడు-యిదివరకు యింట్లో వాళ్లు వదిగి వదిగి అడుగులు మడుగులొత్తితే యిప్పుడు నౌకర్లు, గుమస్తాలు ఆపని చేస్తున్నారు-యిది వరకు చల్దితింటే యిప్పుడు చికెన్ బిర్యానీలు మటన్‌లు తింటున్నాడు, గుడిసెల్లా బంగ్లా అయింది...

డబ్బు విలువ ఏమిటో చిన్నతనానే వాడికి చెప్పి వాడి బుర్రలో ఆ డబ్బేవరం అన్న ఆలోచన పెట్టిననాదే తప్పేమో నని ఎంత విచారిస్తే ఏం లాభం! కిష్టుడివి కిష్టుడిగానే వుంచితే ఆకుటుంబం అక్కడే బాధపడేది. ఆతల్లి ఒక్కతే ఏడిచేది అప్పుడు-యిప్పుడు వాడికి పడి ఎంతమందో ఏడుస్తున్నారు-తిట్లుతినలేక, లంచాలివ్వలేక, అన్నీ ఆమర్చలేక జనం రక రకాలుగా ఏడుస్తున్నారు. కిష్టుడు కిష్టుడుగానే వుంటే ఇంటికి పీడ, చీడపురుగలా మిగిలేవాడు-యిప్పుడు సంఘానికే చీడపురుగయ్యాడు-ఇందులో నానేరం ఎంత అని ఎంత ఆలోచించినా తట్టడం లేదు—

-: :-